
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 361 | హైదరాబాద్ | ఆదివారం | 15 -09 - 2024 | పేజీలు: 8 | రూ.3/-




## ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకం

# ఆవిష్కరించిన రేవంత్



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్14:** అన్ని మతాలు చెప్పింది ఒక్కటేనని, అందరం కలిసిమెలసి శాంతియుతంగా ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని ఆరాంఘర్‌లో రచయిత మౌలానా రెహమాన్ రాసిన ' ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఇది అందరూ చదవాల్సిన పుస్తకమన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు అధ్యక్షుడు మన నగరవాసి అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.' అశోక్, నేను లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఆయన గిరిజనులు మైనార్టీల గురించి మాట్లాడుతుంటే చాలా సంతోషంగా ఉండేది. అసదుద్దీన్ ఓవైసీ కొన్నిసార్లు కాంగ్రెస్‌ను విమర్శించినా సంతోషంగా అనిపించేది. ఎందుకంటే విమర్శించేది నా సోదరుడే కాబట్టి. ప్రస్తుతం లోక్‌సభలో ప్రజల గొంతు వినిపించే వారు తక్కువగా ఉన్నారు. జైపాల్‌రెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు లేరు. ఎన్నికల సమయంలోనే అసద్ భాయ్‌తో కొట్లాట. ఆ తర్వాత నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మంచి చేయడమే మా లక్ష్యం. నగర అభివృద్ధికి కలిసి పని చేయాలి. మూసీ నదిలోకి నగరంలోని చెత్తంతా వస్తోంది. దాని ప్రక్షాళనకు మీ సూచనలు స్వీకరిస్తాం' అని రేవంత్ రెడ్డి అన్నారు.

# మోడీ ఇంట్లో కొత్త జీవి

- లేగదూడ ఫోటోను షేర్ చేసి ప్రధాని



**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,సెప్టెంబర్ 14:** మా ఇంట్లో కొత్త వ్యక్తి వచ్చి చేరిందంటూ ప్రధాని మోడీ వీడియో విడుదల చేశారు. ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ లో ప్రధాన మంత్రి అధికారిక నివాసం ఉన్న విషయం తెలిసిందే. తన నివాసంలో ఉన్న ఓ ఆవు చిన్ని లేగ దూడకు జన్మనిచ్చి ంది ఆ దూడకు మోదీ నామకరణం కూడా చేశారు. దూడ నుదుటిపై కాంతికి చిహ్నంగా ఒక ప్రత్యేకమైన గుర్తు ఉంది. ఈ విశిష్ట లక్షణాన్ని పురస్కరించుకుని దానికి ప్రధాని మోదీ 'దీప్‌జ్యోతి'అని పేరు పెట్టారు. తన నివాసంలో లేగదూడకు శాలువా కప్పి ప్రత్యేక పూజలు కూడా చేశారు. అందుకు సంబంధించిన వీడియోను పోస్టు చేశారు. వీడియోలో ప్రధాని మోదీ.. లేగదూ డను ముద్దాడుతూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.

# ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం దారుణం

- శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- సిఎల్పీని విలీనం చేసుకుని విపక్షం లేకుండా చేసిన ఘనులు
- ప్రతిపక్షం అంటే గౌరవం ఉందన్న డిప్యూటి సింఎం భట్టి
- మేడారం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే మాకేం సబంధం అన్న శ్రీధర్ బాబు



**తెలంగాణవీణ/కరీంనగర్,సెప్టెంబర్14:** బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా.. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించాం. గత భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ల మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం. ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో.. ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు. శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత. భాజపా ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అకాంక్షలను..చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి

వివరాలు 2లో




# కామ్రేడ్ ఇక సెలవు..

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్14:** వామపక్ష యోదుడు సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అంతియయాత్ర ముగిసింది. ఆయన భౌతికకాయన్ని ఢిల్లీలోని ఎయిమ్స్ కు అప్పగించారు.అంతకు ముందు ఢిల్లీలోని ఏకేజీ భవన్ లో ఉదయం 11గంటల నుండి 3.00గంటల వరకు ఆయన భౌతికకాయన్ని సందర్శానర్థం ఉంచారు. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తుది వీడ్కోలు పలుకుతూ రెడ్ సెల్యూట్ చేశారు. తరువాత ఏకేజీ భవన్ నుండి ఢిల్లీ ఎయిమ్స్ వరకు ఏచూరి అంతిమయాత్ర నిర్వహించారు. తమ సహచర కామ్రేడ్ అంతిమవీడ్కోలు పలుకుతూ పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కారత్, పినరయి విజయన్, మాణిక్ సర్కార్, బృందకారత్, ఎంఎ బేబీ, బీవీ రాఘవులు, సుభాషిణీ అలీ, తపన్ సేన్, విజయరాఘవన్, సూర్యాప్రకాశ్ మిశ్రాలు ముందుండి అంతిమయాత్రను నడిపించాడు. తరువాత భోదన, పరిశోధన నిమిత్తం ఎయిమ్స్ కు అప్పగించారు.జేఎన్ యూ విధ్యార్ధి సంఘ నేతగా, ఉత్తమ పార్లమెంటేరియన్ గా, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా గొప్ప పోరాట స్ఫూర్తిని, రాజకీయ దక్షతను ప్రదర్శించిన ఏచూరి దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకుని వెళ్లిపోయారు.అల్విదా కామ్రేడ్... అల్విదా..

## అసమర్థుడి జీవన యాత్రలా

# రేవంత్ పాలన

- పాడిని హౌజ్ అరెస్ట్ చేయించి దాడి చేశారు
- దాడి సమయంలో ఉన్న పోలీసులను సస్పెండ్ చేయాలి
- వందరోజుల్లో గ్యారెంటీలు అని తోక ముడిచారు
- అన్నివర్గాలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి
- కాళ్లు పట్టుకుని ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్14:** రాష్ట్రంలో అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెచ్చిపోయి విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అమెరికా నుంచి హైదరాబాద్ తిరిగొచ్చిన కేటీఆర్.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. సీఎం రేవంత్ రెడ్డి, అరికెపూడి గాంధీలపై ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని ఆరోపించారు. పాడి కౌశిక్ రెడ్డిని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తొమ్మిదిన్నర నెలలుగా అసమర్థుడి జీవనయాత్రలా రేవంత్ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి, రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్యేల ఇంటికి చేరి, కాళ్లు పట్టుకొని మరీ కండువాలు కప్పుతాడని కేటీఆర్ విమర్శించారు. పదిమంది ఎమ్మెల్యేలు పోయారు, ఇంకా వస్తారు అని కాంగ్రెస్ మంత్రులు నుంచి ఎమ్మెల్యేల వరకు మాట్లాడుతున్నారని అన్నారు. హైకోర్టు తీర్పు తర్వాత కాంగ్రెస్‌లో భయం

వివరాలు 2లో

# హైడ్రా ముమ్మాటికి చట్టబద్ధ సంస్థనే

- టాస్క్‌ఫోర్స్ తరహాలో అధికారాలు
- త్వరలోనే ఆర్డినెన్స్ కూడా రాబోతోంది
- కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్ 14:** జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటు చేశారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."హైడ్రా చట్టబద్ధతపై కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇది చట్టబద్ధమైనదే. కార్యనిర్వాహక తీర్మానం ద్వారానే ఏర్పాటు చేశారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుంది.విశేష అధికారాలు కూడా రాబోతున్నాయి. 6 వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తాం. గ్రేహౌండ్స్, టాస్కోర్స్ తరహాలో హైడ్రా పనిచేస్తుంది" అని రంగనాథ్ తెలిపారు.


## మాజీ చీఫ్ సెక్రటరీకీ

# సీఐడీ నోటీసులు

2లో

# ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు

## మజ్లిస్‌కు భయపడుతున్న సింఎం రేవంత్



## మంథనిలో సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి





**తెలంగాణవీణ/మంథని,సెప్టెంబర్14:** మంథని పట్టణంలో గిట్లస్ హబ్ హైదరాబాద్ కు చెందిన సెంటిలియన్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.చైర్ పర్సన్ పెంద్రు రమ,సురేష్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 20న తెలంగాణ కేబినేట్ భేటీ

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్14:**తెలంగాణ మంత్రి వర్గం సమావేశం 20న జరుగనుంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రిమండలి భేటీ అవుతుంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో వరదలు, కేంద్ర ప్రభుత్వ సాయంపై చర్చించనున్నారు. అదేవిధంగా హైడ్రా పని విధానం, హైడ్రా చట్టబద్ధతకు ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశంపై చర్చిస్తారు. బీసీ రిజర్వేషన్, కులగణన, 200 పంచాయతీయల ఏర్పాటుపై ఆర్డినెన్స్ తీసుకొచ్చే అంశం చర్చకు రానుంది. దీంతోపాటు రుణమాఫీ, రైతుభరోసాపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.

## వ్యవసాయ శాఖ సలహాదారుగా పోచారం బాధ్యతలు

**- అభినందించిన మంత్రి పొన్నం తదితరులు**



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్14:** తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారుగా పోచారం శ్రీనివాసరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఉద్యానవన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పోచారం శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.దేశానికి, రాష్ట్రాని రైతే వెన్నుముక... అలాంటి రైతు కష్టాలను తీర్చేలా ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని పోచారం కోరారు. వ్యవసాయదారుడు దేశానికి అన్నం పెట్టేవాడని, ఆయనను సరిగ్గా చూసుకుంటే దేశ ప్రగతి సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకపోయినా.. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా పథకాలు, ప్రాజెక్టులు పూర్తి వంటి వాటికి సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన అనుభవంతో సలహాలు ఇస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## శ్రీజ డెయిరీతో హరీష్ రావు అక్రమాలు

**- మదర్ డెయిరీ విజేతలకు మంత్రి కోమటిరెడ్డి అభినందనలు**

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్14:** మాజీ మంత్రి, సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం హరీష్‌రావు బినామీ అని.. ఆ పేరుతో ఆయన చేసిన మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని ఆరోపించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల మదర్ డైరీ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. చైర్మన్‌గా ఎంపికైన మధుసూదన్ రెడ్డికి, ఈ ఎన్నికలో గెలిచిన ఆరుగురు డైరెక్టర్‌లకు ఎన్నికల అధికారితో కలిసి సర్టిఫికెట్‌లను మంత్రి కోమటిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఈ ఎన్నికల్లో 6కు 6 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచిందని తెలిపారు.. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో అన్ని ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లు, హాస్పిటళ్లకు మదర్ డైరీ పాలు సరఫరా చేయాలని... ఆ రెండు జిల్లాల కలెక్టర్లకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మదర్ డైరీ పాలు ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లను మంత్రి కోమటి రెడ్డి కోరారు. యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి మదర్ డైరీ నుంచే లడ్డూల తయారీకి అవసరమయ్యే నెయ్యిని అందజేయాలని మంత్రి కొండా సురేఖకు తెలిపారు. దీంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంలో జారీ చేసిన పాత జీవోను వెంటనే రద్దు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. యాదగిరిగుట్ట, వేములవాడ దేవస్థానాలకు లడ్డూల తయారీకి మదర్ డైరీ నుంచి నెయ్యి తరలింపును వెంటనే ప్రారంభించాలని మంత్రి కొండా సురేఖను కోరారు ఇలా చేయడం ద్వారా రూ. 60 కోట్ల అప్పులో ఉన్న మదర్ డైరీ అప్పును త్వరగా తీర్చే అవకాశం ఉందని అన్నారు.

# ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

విక్రమార్క అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో వున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు 18 కోట్ల రూపాయలను అందజేశామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రుణమాఫీ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. రైతులకు ఇన్స్యూరెన్స్ డబ్బులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్న భట్టి... 2030 వరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 20 వేల మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు ఆదాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా 30 గ్రామాలకు ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ పవర్ అందించనున్నామన్నారు. మేడారం గ్రామాన్ని సోలార్ పవర్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా 18 వేల కోట్ల రూపాయలను 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేదనన్న భట్టి ఎల్లంపల్లి ముంపు గ్రామస్తులకు పెండింగ్ లో ఉన్న 18 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఆదిలాబాదు నుండి ఖమ్మం వరకి పాదయాత్ర చేసానని, మీ అందరి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజల ఆశయాలని చట్టాలుగా మార్చి పని చేస్తుంది మా ప్రభుత్వమని, ప్రాజెక్టుల కొసం భూములని ఇచ్చిన వారికి గౌరవం ఇవ్వాలి.అందుకే నిధులు విడుదల చేస్తున్నామన్నారు. రెండు లక్షలు రుణమాఫి చేస్తానని మాట ఇచ్చాం చేసి చూపామని, హామీ ఇవ్వకున్నా 2 లక్షల పైన ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించామని, లక్ష రుణమాఫి చేస్తానని మోసం చేసింది నాటి బిఅర్ఎస్ ప్రభుత్వమన్నారు. రుణమాఫీపై బీఅర్ఎస్ మాట్లాడే మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన మండిపడ్డారు. రెండు లక్షల పైన ఉన్నవారికి కూడ వెసులుబాటు కల్పించే యత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా.' ఓడిపోయిన కూడ రోడ్ల మీదకి వచ్చి బిఅర్ఎస్ ఆందోళన చేస్తుంది. పంటలతో పాటుగా పవర్ ఉత్పత్తి ద్వారా రైతుకు ఆదాయం సమకూరే ఏర్పాటు చేస్తాం. మేడారం గ్రామానికి సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తాం. భవిష్యత్తులో విద్యుత్ రంగంలో తెలంగాణని మోడల్ గా తయ్యారు చేస్తాం. పత్తిపాక రిజర్వాయర్ కోసం బడ్జెట్ లో ప్రతిపాదించాము.త్వరలోనే పనులు మొదలు పెడతాం. ' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. ఆ ఇద్దరూ బీఆరస్ ఎమ్మెల్యేలే.. వారి అంతర్గత విభేధాలతో కొట్టుకున్నారని క్లారిటీ ఇచ్చారు. పత్తిపాక రిజర్వాయర్‌ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. పనులు మొదలు పెడుతామన్నారు. పత్తపాక రిజర్వాయర్‌కి ఈ బ్జడెట్‌లో డబ్బులు కెటాయించామన్నారు. అర్థిక మంత్రిగా భట్టి ఈ రాష్ట్రంని బడ్జెట్ పరంగా గాడిలో పెడుతున్నారని అన్నారు. సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే తప్ప అందరికీ రుణమాఫి అయ్యిందన్నారు. అంతకు ముందు పెద్దపల్లి జిల్లా మంథనిలో సెంటిలియన్ సాఫ్ట్ వేర్ కంపనీని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మంథని ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ ఉంటుందన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనేది మా సంకల్పం అన్నారు. మా మంథని ప్రాంత మేధస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మంథని లో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

# అసమర్థుడి జీవన యాత్రలా రేవంత్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

మొదలైందని తెలిపారు. ఫిరాయింపులపై స్పీకర్‌ను కలిసి సుప్రీం కోర్టు తీర్పులను సైతం ఉటంకిస్తూ పిర్యాదు చేశామని చెప్పారు. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, కడియం శ్రీహరి మీద డిస్ క్వాలిఫై పిటిషన్ వేసింది కౌశిక్ రెడ్డి అని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున హైకోర్టు జస్టిస్‌కు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపండి, చావు డప్పులు కొట్టండి అని నాడు రేవంత్ రెడ్డి మాట్లాడారని కేటీఆర్ అన్నారు. కానీ హైకోర్టు తీర్పు వచ్చిన రోజు అరికెపూడి గాంధీని ఖంఅ చైర్మన్‌గా నియమిస్తూ ప్రకటన చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ ఎలా నియమిస్తారని అని ప్రశ్నిస్తే, పోలీసుల అండతో ఎమ్మెల్యే ఇంటిపై దాడికి దిగారని మండిపడ్డారు. ఈ రకమైన గుండాగిరి పదేళ్లలో ఎప్పుడూ లేదని తెలిపారు. ఫ్యాక్షన్ సినిమాలు తలపించేలా దాడులు చేశారని అన్నారు. రేపు జరగకూడనిది జరిగితే, ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో ఇప్పటికైనా చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గ్యారెంటీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి హైడ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. పైశాచిక ఆనందం కోసం ఇదంతా రేవంత్ చేస్తున్నాడని అన్నారు. కానీ ఇవన్నీ తిరిగి రేవంత్‌కు తిరిగి చుట్టుకుంటాయని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని స్పష్టం చేశారు.పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసి, పోలీసులే దాడి చేయించారని కేటీఆర్ అన్నారు. దాడి జరిగినప్పుడు ఇక్కడ విధుల్లో విఫలమైన పోలీసులను సస్పెండ్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి, అర్ధరాత్రి వరకు తిప్పితే, తెలంగాణ ప్రజలు మొత్తం తమ వెంట నిలిచారని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే తెలంగాణ ప్రజల పౌరుషం చాటారని అన్నారు. నిన్న మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేసి, గాంధీకి రక్షణ కల్పించారని అన్నారు. అదే గాంధీని హౌస్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో పదేళ్లలో శాంతి భద్రతలు అద్భుతంగా నిర్వహించామని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రజలు అందరూ మా వారే అని స్పష్టం చేశారు. ప్రాంతీయతత్వం మీద దాడులు గతంలో లేవు, ఇప్పుడు ఉండవని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని, రేవంత్ కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఎందుకు చేరావని అరికెపూడి గాంధీని నిలదీశారు. దిక్కుమాలిన పిఎసి పదవి కోసం ఇలాంటి మాటలు మాట్లాడేందుకు సిగ్గు ఉండాలని విమర్శించారు.

## ఖైరతాబాద్ వినాయకుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**- కిటకిటలాడిన మెట్రో రైళ్లు**

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్14:** ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. ఖైరతాబాద్ గణేశుడి దర్శనానికి ఎల్బీనగర్, మియాపూర్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో మెట్రో స్టేషన్ పరిసరాలు సందడిగా మారాయి. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో ఖైరతాబాద్ గణేశుడికి భక్తుల తాకిడి పెరిగింది. దీంతో మెట్రో రైలు యాజమాన్యం భక్తులకు ఎలాంటి ఇబ్బందికలగకుండా ఏర్పాట్లు చేస్తోంది. టికెట్ కౌంటర్లు, ఎగ్జిట్ గేట్ల వద్ద రద్దీ పెరగకుండా తగిన చర్యలు చేపట్టింది. క్యూఆర్ కోడ్ టికెట్లకు, కార్డ్ ద్వారా వెళ్లే ప్రయాణికులను వేర్వేరుగా పంపిస్తోంది. స్టేషన్ లోపల ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా ముందస్తుగానే టికెట్లు బుక్ చేసుకోవాలని, కార్డులో సరిపడా డబ్బులు లేకపోతే ఎంట్రీ స్టేషన్‌లో రీఛార్జ్ చేసుకోవాలని ప్రయాణికులకు సూచిస్తున్నారు. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌లో ఉదయం నుంచి గంట గంటకు రద్దీ పెరుగుతుండటంతో మెట్రో యాజమాన్యం అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. టికెట్ కౌంటర్లు, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్లతోపాటు ఎ÷-లాట్ ఫాం వద్ద భద్రతా సిబ్బంది ప్రయాణికులకు తగిన సూచనలు చేస్తున్నారు.

## మజ్లిస్‌కు భయపడుతున్న సిఎం రేవంత్

**- అందుకే విమోచనోత్సవాలకు రావడం లేదు**

**- బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు**



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్14:** మజ్లిస్ ఒత్తిడికి తలొగ్గి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ విమోచన వేడుకలకు హాజరుకావడం లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కేంద్రం నిర్వహించే వేడుకలకు ముఖ్యమంత్రి రాకపోవడం విచారకరమన్నారు. సీఎం రేవంత్ విమోచన దినమని ఎందుకు పలకట్లేదని ప్రశ్నించారు. ఈ నెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో పార్టీ నాయకులతో కలిసి ఎంపీ లక్ష్మణ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విమోచన వేడులకు సీఎం రేవంత్ రెడ్డి రాకపోవడంపై మండిపడ్డారు. గత మూడేండ్లుగా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన వేడుకలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నది. ఈ వేడుకలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా వస్తున్నట్లు బీజేపీ ప్రకటించింది. అయితే హర్యానా, జమ్ముకశ్మీర్ ఎన్నికల నేపథ్యంలో ఆయన ఈ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా కిషన్‌రెడ్డితోపాటు సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజాపన దినోత్సవం పేరుతో అధికారికంగా వేడుకలను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటూ కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ని ఆహ్వానించింది.

## పామాయిల్ రైతులకు భారీ ఊరట

**- ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం పెంపు**

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్14:** తెలంగాణ పామాయిల్ రైతులకు భారీ ఊరట లభించింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తిపై ముడి పామాయిల్ దిగుమతిపై 5.5 నుంచి 27.5 పన్ను శాతం పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు రాష్ట్ర పామాయిల్ రైతుల తరఫున మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడంతో ఆయిల్‌పామ్ గెలల ధర తగ్గడంతో రైతులు నిరాశ చెందారు. దీంతో కొత్తగా పంట సాగు చేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపిందని మంత్రి అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులకు అధిక ధర అందించి రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు లాభసాటిగా తీర్చిదిద్దాలని నిర్ణయించుకున్నట్లు మంత్రి చెప్పారు. కొత్త రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకం తిరిగి విధించి దేశీయ పామాయిల్ రైతులను ఆదుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా మంత్రి తుమ్మల కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి తుమ్మలతోపాటు ఆయిల్‌పామ్ రైతులు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి చొరవతో 13న కేంద్రం ముడి పామాయిల్ దిగుమతిపై సుంకం 5.5 నుంచి 27.5 శాతం పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. యిల్‌పామ్ గెలల ధర రూ.1500 నుంచి రూ.1700 వరకు పెరిగితే టన్ను రూ.16,500 దాటే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 44,400 ఎకరాల్లో పామాయిల్ తోటల నుంచి 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి వస్తుందన్నారు. ఈ దిగుమతి సుంకం పెంపుదల 9,366 మంది ఆయిల్‌పామ్ రైతులకు అదనంగా లబ్ధి చేకూరే అవకాశం ఉందని చెప్పారు. పామాయిల్ దిగుమతిపై కేంద్రానికి ఏడాదికి రూ.80 వేల కోట్లు విదేశీ మారక ద్రవ్యం ఖర్చవుతుందని, దిగుమతి సుంకాలు విధించడంతో దేశంలో, తెలంగాణలో పామాయిల్ రైతులు ప్రయోజనం పొందుతారన్నారు. అంతేకాకుండా గెలల ధరల పెరుగుదలతో కొత్త రైతులు పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపే అవకాశం ఉంటుందన్నారు.

## మాజీ చీఫ్ సెక్రటరీకీ సీఐడీ నోటీసులు



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్14:** వాణిజ్య పన్నుల శాఖ కుంభకోణంలో సీఐడి దర్యాప్తు ముమ్మరం చేసింది. 1400 కోట్ల స్కామ్ జరిగినట్లు సీఐడి అధికారులు గుర్తించారు.వస్తువులు సరఫరా చేయక పోయినా చేసినట్లు, ఫేక్ ఇన్వాయిస్లను సఅష్టించి ఐటీసీని క్లయిమ్ చేసినట్లు వాణిజ్య పన్నుల శాఖ గుర్తించింది. వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ కాశి విశ్వేశ్వర రావు, డిప్యూటీ కమిషనర్ శివరాం, ప్రసాద్ లకు సీఐడి నోటీసులు జారీ చేసింది.త్వరలోనే ఈ స్కామ్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను సీఐడి విచారించి స్టేట్ మెంట్ నమోదుకు సిద్ధమవుతుంది. తెలంగాణలో ఐజీఎస్టీ (ఇంటిగ్రేటెడ్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్) ఎగవేత ద్వారా భారీ మోసం జరిగినట్లు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ విభాగం పేర్కొంది. ఈ వ్యవహారంపై నమోదైన కేసులో తెలంగాణ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ పేరును ఏ-5గా పోలీసులు చేర్చారు. ఇదే కేసులో ఏ-1గా తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ ఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, ఏ-2గా ఉప కమిషనర్ ఎ.శివరామ్ ప్రసాద్, ఏ-3గా హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఏ-4గా ప్లాయంటో టెక్నాలజీస్ కంపెనీలు ఉన్నాయి.

తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# రాష్ట్ర విద్యుత్ అవసరాలకు సరిపడా బొగ్గును అందించాలి !

**తెలంగాణవీణ/హైదరాబాద్:** రాష్ట్రంలోని థర్మల్ పవర్ స్టేషన్లకు బొగ్గు కొరత లేకుండా బొగ్గును సరఫరా చేయాలని, ఇందుకోసం రోజుకు కనీసం రెండు లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి అంతే మొత్తంలో రవాణా చేయాలని సింగరేణి చైర్మన్, ఎండీ ఎన్.బలరాం అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. ఈరోజు (శనివారం) ఆయన అన్ని ఏరియాల జీఎంలతో వీడియో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఏరియా ఉత్పత్తిని ఆయన సమీక్షించారు. భారీ వర్షాల కారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో నిలిచిన నీటిని తక్షణమే తొలగించాలని, అవసరమైతే అదనపు పంపులను వినియోగించి బొగ్గు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రోజుకు కనీసం 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని కోరారు.రాష్ట్ర విద్యుత్ అవసరాలకు సరిపడా బొగ్గును అందించాల్సిన బాధ్యత సింగరేణి కంపెనీపై ఉందని, ఉద్యోగులు, అధికారులు దీనిని దృష్టిలో ఉంచుకుని



అంకితభావంతో పనిచేసి రక్షణతో ఉత్పత్తులు సాధించాలని పిలుపునిచ్చారు. గత మూడు నెలల్లో వర్షాల కారణంగా నష్టపోయిన ఉత్పత్తి నష్టాన్ని భర్తీ చేసేందుకు కృషి చేయాలన్నారు.అలాగే కొత్తగూడెంలో వి.కె.ఓ.సి. మొదటి దశ అటవీ అనుమతులు లభించినందున, వచ్చే రెండు నెలల్లో ఉత్పత్తి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏరియాల్లో జనరల్ మేనేజర్లు సూచించిన వాటిపై ఆయన అప్పటికప్పుడు డైరెక్టర్లతో చర్చించి ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణరావు (ఈ అండ్ ఎం.), జి.వెంకటేశ్వర్ రెడ్డి (పిపి, పా), జనరల్ మేనేజర్ కో–ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జి.ఎం. (సి.పి.పి.) జక్కం రమేష్ వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల కార్పోరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# సమతుల ఆహారం తీసుకోవాలి రక్తహీనతను, ఎనిమీయను పారదోలాలి

**తెలంగాణవీణ/సిరిసిల్ల:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి సీతక్క ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ మాసం రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతంగా కొనసాగించబడుతుంది.. ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ సూచనలు సలహాలతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జాగారి ఆదేశాలతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించబడుతుంది. మొత్తం 587 అంగన్వాడీ కేంద్రాలలో గానూ మొదటి దపాలో ఈరోజు గర్భిణీలు సుమారు 56 కేంద్రాల పరిధిలో గర్భిణీలు,బాలింతలు, పిల్లలకు, కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు వారి సిబ్బంది అన్ని ప్రాథమిక వైద్య కేంద్రాలలోని వైద్యులు మెడికల్ ఆఫీసర్లు ఆశ మరియు అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీ రాజం వేములవాడ పట్టణము, మారుపాక ,లింగంపల్లి, హనుమాజీపేట బొల్లారం ,మంగళపల్లి గ్రామాలలో సందర్శించడం జరిగింది. అక్కడ జరుగుతున్న రక్తహీనత నిర్ధారణ పరీక్షలను పరిశీలించడం జరిగింది. అలాగే రక్తహీనత లోపం




కనపడిన వారికి మిగతా లబ్ధిదారులందరికీ రక్తహీనతను అధిగమించడానికి ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో వివరించడం జరిగింది. ఆకుకూరలు, చిక్కుడు జాతి విత్తనాలు, మొలకెత్తుతున్న విత్తనాలు, చికెన్, ఫిష్, స్థానికంగా లభించే అటువంటి అన్ని రకాల ఆకుకూరలు, పాలకూర,మెంతికూర తోటకూర, బచ్చలి కూర, గోంగూర తో పాటు తృణధాన్యాలు మిల్లెట్స్ అయినటువంటి రాగులు, సజ్జలు జొన్నలు, కొర్రలు లాంటి ఆహార పదార్థాలను విరివిగా తీసుకోవాలని సూచించారు. వాటన్నింటినీ తప్పనిసరిగా వాడాలని సూచించారు. అలాగే పోషకాహార లోపంతో బాధపడకుండా ఉండాలంటే మన ఆహార పదార్థాల్లో అన్ని రకాలైనటువంటి ఈ సమతుల ఆహార పదార్థాలు ఉండాలని సూచించారు. మనం వైద్యశాలకు వెళ్లి నిర్ధారణ పరీక్షలు మందులకు ధనాన్ని దుర్వినియోగం చేసుకునే బదులుగా మంచి ఆహారం తీసుకొని మన బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలిపారు, దీనిని మించి ఏది ఉండదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సుచరిత సూపర్వైజర్ అంజమ్మ , డి హబ్ కోఆర్డినేటర్ రోజా, సఖి కౌన్సిలర్ సుమలత, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఆశాలు, హెల్త్ సూపర్వైజర్లు మొదలైన వారు పాల్గొన్నారు.

# 15 ఏండ్లు దాటిన బండ్లు ఇక తుక్కు కిందికే...

**- త్వరలో రాష్ట్రంలో రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాప్ ఫెసిలిటీ పాలసీ**

**తెలంగాణవీణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో వాహనాల పొగతో హైదరాబాద్, ఇతర సిటీల్లో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరిన నేపథ్యంలో పొల్యూషన్ ను కంట్రోల్ చేయడంపై రవాణా శాఖ అధికారులు దృష్టి సారించారు. పదిహేనేండ్లు దాటిన టూ, త్రీ, ఫోర్ వీలర్లను ఇకపై రోడ్లపైకి అనుమతించరాదని, వాటిని తుక్కుగా మార్చాల్సిందేనని నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా త్వరలోనే ఆర్వీఎస్ఎఫ్(రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాప్ ఫెసిలిటీ) పేరుతో కొత్త పాలసీని అమలు చేసేందుకు సిద్ధమయ్యారు.ఇప్పటికే ఈ పాలసీని అమలు చేస్తున్న మహారాష్ట్ర, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో మన రవాణా శాఖ అధికారులు పర్యటించి పూర్తి స్థాయిలో స్టడీ చేశారు. కాల చెల్లిన వాహనాలను తుక్కుగా మార్చేందుకుగాను టెండర్లు ఆహ్వానించగా.. టాటా, మహీంద్రా, మరో కంపెనీ ముందుకు వచ్చాయి.ప్రస్తుతం ఈ కంపెనీలు హైదరాబాద్ తోపాటు మరో రెండు చోట్ల పాత వెహికల్స్ ను స్క్రాప్ గా మార్చే యూనిట్ల పనులు ప్రారంభించాయి. రాష్ట్రంలో టూ, త్రీ, ఫోర్ వీలర్లు కలిపి దాదాపు కోటికిపైనే ఉన్నాయి. వీటిలో సుమారు 20 లక్షలకుపైగానే 15 ఏండ్లు పైబడిన వెహికల్స్ ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు.ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే సుమారు10 లక్షల పాత వెహికల్స్ ఉండవచ్చని భావిస్తున్నారు. రవాణా శాఖ అధికారికంగా ఈ లెక్కలు తీసే పనిలో నిమగ్నమైంది.



## పొల్యూషన్తో పాటు నేరాల కట్టడి

వెహికల్ స్క్రాప్ పాలసీతో ఇటు పొల్యూషన్ ను కంట్రోల్ చేయడమే కాకుండా అటు నేరాలను కూడా బాగా తగ్గించవచ్చని రవాణా శాఖ అధికారులు చెప్తున్నారు. కొందరు పాత వెహికల్స్ ను ఇతరులకు అమ్మి కొత్తవి కొంటుంటారు.కానీ పాత వెహికల్ ను కొన్నవారికి రిజిస్ట్రేషన్ చేయరు. దీనివల్ల పాత వాహనాలు మూడు, నాలుగు చేతులు మారినా.. అవి ప్రస్తుతం నడుపుతున్న వారి పేరిట కాకుండా వేరేవాళ్ల పేర్ల మీద ఉంటున్నాయి. ఇలాంటి బండ్లపై వచ్చి దొంగలు చైన్ స్నాచింగ్ లు, ఇతర నేరాలకు పాల్పడితే ఆ వెహికల్స్ నెంబర్ల ఆధారంగా క్రిమినల్స్ ను పట్టుకోవడం పోలీసులకు కష్టమవుతోంది.ఆ వాహనాల ఓనర్ల అడ్రస్ లకు వెళ్లి ఆరా తీస్తే.. తాము ఆ బండ్లను ఎప్పుడో అమ్మేశామని, ప్రస్తుతం ఎవరి వద్ద ఉందో కూడా తెలియదని చెప్తున్నారు. అయితే, ఆర్వీఎస్ఎఫ్ పాలసీ అమలులోకి వస్తే ఇకపై 15 ఏండ్లు దాటిన పాత వెహికల్స్ ను స్క్రాప్ కు వేయడం తప్ప అమ్మేందుకు అవకాశం ఉండదు.ఆ వెహికల్ తప్పనిసరిగా రవాణా శాఖ రికార్డుల్లో ఉంటుంది. దీనివల్ల ఇటు కాలుష్యం, అటు నేరాలు రెండూ తగ్గుతాయని అంటున్నారు. అన్నీ అనుకూలిస్తే ఈ ఏడాది చివరిలోపే ఈ పాలసీ అమలు కావచ్చని అధికారులు చెప్తున్నారు.

## సర్టిఫికెట్ ఆధారంగా 10% డిస్కౌంట్

పాత వెహికల్స్ ను స్క్రాప్ గా మార్చడం వల్ల ఆ వెహికల్స్ ఓనర్లకు కొంత మేలు జరిగేలా కూడా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. పాత వెహికల్స్ ను స్క్రాప్ గా మార్చినప్పుడు వచ్చే ఇనుప తుక్కుకు ఎన్ని కిలోలు అయితే అంత మొత్తానికి మార్కెట్ రేటు ప్రకారం ధరను చెల్లించనున్నారు.అలాగే వెహికల్ ఓనర్ కు ఒక సర్టిఫికెట్ కూడా అందజేస్తారు. అతడు కొత్త వెహికల్ ను కొనేటప్పుడు ఈ సర్టిఫికెట్ చూపిస్తే 10 శాతం డిస్కౌంట్ ఇచ్చేలా నిబంధనలు రూపొందిస్తున్నారు..

# ధాత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజే సౌండ్ సిస్టమ్ బహుకరణ

**• చైతన్య యూత్ అసోసియేషన్ వారు "మహా అన్నదానం"**

**తెలంగాణవీణ/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 14:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా "ధాత్రీ ఫౌండేషన్" ఫౌండర్ చైర్మన్ డాక్టర్ కూడికాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో చింతనెక్కొండ గ్రామంలో జరుగు ప్రతి పూజా కార్యక్రమానికి ఉపయోగించుకునే విధంగా డీజే సౌండ్ సిస్టంను బహుకరించారు. శనివారం వరంగల్ లోని ధాత్రీ ఆయుర్వేదిక్ క్లినిక్ ఆవరణలో స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ చేతుల మీదుగా పర్వతగిరి మండలం, చింత నెక్కొండ గ్రామస్తులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు కర్రె రమాదేవి, ధాత్రీ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ షమీం, ట్రెజరర్ ఎద్దు మహేష్, చింత నెక్కొండ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ధర్మోజు దేవేందర్, పూజారి రాజు, చెవుల పెల్లి శాంతి రావు, దుండి సురేష్ తదితరులు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏషియన్ శ్రీదేవి మహల్ పక్కన గల జితేందర్ సింగ్ నగర్ కాలనీ స్లమ్ ఏరియాలో ధాత్రీ ఫౌండేషన్ సహకారంతో యువ చైతన్య యూత్ అసోసియేషన్ వారు "మహా అన్న ప్రసాద వితరణ" కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ధాత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కుడికాల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ షమీం, మాదారపు సోమశేఖర్, ఇమ్మడి రాము, డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీధర్, హెల్పింగ్ హాండ్స్ స్టేట్ ప్రెసిడెంట్ బొంగోని రాజు, యూత్ కమిటీ సభ్యులు గద్దెపాటి లవ కుమార్, వంగాల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఉన్న బీసీలపై ఎందుకీ వివక్ష



**తెలంగాణవీణ/గజ్వేల్:** కేంద్ర బడ్జెట్లో ఇతర దేశాలకు సాయంలో భాగంగా కేటాయించిన బడ్జెట్.భూటాన్ రూ. 2068 కోట్లు, నేపాల్ రూ. 700 కోట్లు, మాల్దీవులు రూ. 400 కోట్లు, మారిషస్ రూ.370 కోట్లు, శ్రీలంక రూ.245 కోట్లు మొత్తం రూ. 3,783 కోట్లు.ఈ దేశంలో ఉన్న 70 కోట్ల OBCలకు కేటాయించిన మొత్తం 3300 కోట్లు.పరాయి దేశ ప్రజల కన్నా తక్కువైపోయారా ఈ దేశ బీసీలు అని వారు అన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న బీసీలపై కేంద్ర బడ్జెట్ లో 70 కోట్లు OBCలకు 3300 కోట్ల కేటాయింపు పై ఎందుకీ వివక్ష.షార్క్ దేశాల కంటే BCలకు కేటాయించిన బడ్జెట్ చాలా దారుణంగా ఉందనిబీసీ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమంలో బీసీ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షుడు వల్లపు నర్సిములు,బిసి ఫ్రంట్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి వెంకట్ చారి,బీసీ ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సలేంద్రి శ్రీనివాస్ యాదవ్,బీసీ ఫ్రంట్ గజ్వేల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, పద్మశాలి సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్ దేశెట్టి యాదగిరి, తెలంగాణ బీసీ సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి శ్రీను, జాతీయ బిసి సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ఇన్చార్జి సోషల్ మీడియా బొల్లమొయిన శ్రీనివాస్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బీసీ సంఘాల ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే 70 కోట్ల BCలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు6,7 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి BCలపై బాధ్యత ఉందని కోరుతూ బీసీ సంఘం గజ్వేల్ మండల అధ్యక్షుడు వల్లపు నర్సిములు పిలుపునిచ్చారు.

# గణనాథుడుని దర్శించుకున్న మంత్రి



**తెలంగాణవీణ/మంథని:** కూచిరాజుపల్లి లోని యువసేన యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించినటువంటి గణనాథుడుని శనివారం రోజున ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబటి సత్యనారాయణ, జానీ యూత్ సభ్యులు,ప్రజలు పిల్లలు పాల్గొన్నారు.

# 108 దీపాల అలంకరణ మహోత్సవం



**తెలంగాణవీణ/మంథని:**శనివారం రోజున సిరివెన్నెల గజాననన మండలి వద్ద 108 దీపాలతో అలంకరణ మహోత్సవ కార్యక్రమాన్ని కూచిరాజ్ పల్లి గ్రామ మహిళలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందచేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి

**తెలంగాణవీణ/చిట్యాల, సెప్టెంబర్ 14:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన రాపోలు సుధాకర్ కు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి చెక్కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య మండల బీసీ సెల్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ జూకల్ గ్రామ శాఖ అధ్యక్షులు సూర నరేందర్ మండల అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ బొమ్మ కిరణ్లు పాల్గొన్నారు.

# సమాజంలో మతం తీవ్ర ప్రభావం చూపిస్తోంది: ప్రొఫెసర్ హరగోపాల్





**తెలంగాణవీణ/కాప్రా:** నేటి విద్యారంగం మీద రాజ్యం, మార్కెట్, మతం తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయనీ, విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసి తమ అదుపులోకి తెచ్చుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని , కేంద్ర బడ్జెట్ లో యూనివర్సిటీలకు 60 శాతం కేటాయింపులు తగ్గించచడమే దీనికి నిదర్శనం ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా సర్కిల్ ఏ.ఎస్.రావు నగర్ లోని అణుపురం కమ్యూనిటీ హాలులో జనవిజ్ఞాన వేదిక 5వ రాష్ట్ర మహా సభలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ రిటైర్డు శాస్త్రవేత్త డాక్టర్ మహతాబ్ సోహ్రాబ్ బాంజీ, ప్రొఫెసర్ హరగోపాల్, ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్, పలువురు ప్రముఖులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, మహిళలు, పాల్గొన్నారు. ప్రముఖ సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ జి.హరగోపాల్ 'విద్యా విధానం–వక్రీకరణలు' అనే అంశంపై మాట్లాడారు.యూనివర్సిటీల స్వేచ్ఛను ప్రభుత్వం హరిస్తుంది అన్నారు. మనం ప్రస్తుతం కౌంటర్ రెవల్యూషన్ లో ఉన్నాం అన్నారు. మానవ సంబంధాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయన్నారు. త్యాగాల నుంచే జ్ఞానం వచ్చిందనీ, పాఠాలు, చరిత్రను మారుస్తున్నారన్నారు. కొత్త సమస్య వస్తే కొత్త కోర్సు వస్తుందనీ, .విద్యారంగం హరించుకుపోతుంది అన్నారు. అంబానీ యూనివర్సిటీ పెట్టేందుకు రూ.వెయ్యి కోట్లు కేటాయించారన్నారు. సమాజం ప్రశ్న దగ్గర ఆగిందనీ, విశ్వ విద్యాలయాలు, విద్య నిర్బంధంలో ఉందన్నారు. యూనివర్సిటీల్లో ఒకే భావజాలాన్ని సంబంధించిన వారికే రిక్రూట్ చేస్తున్నారన్నారు. సమాజంలో సామాజిక చైతన్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్ 'ప్రగతికి తొలిమెట్టు ప్రశ్న' అనే అంశంపై మాట్లాడుతూ..జన విజ్ఞానం అంటే జనుల్లో ఉన్న విజ్ఞానమా, జనం కోసం విజ్ఞానమా అని అడిగారు. శాస్త్ర విజ్ఞానాన్ని, విశ్వాసాన్ని వేరు చేశారన్నారు. ప్రజా స్వామ్యానికి జన్మస్థానం భారతదేశమన్నారు. సమాజ పురోగతికి ప్రశ్నే కీలకమనీ, హేతువాదులు ప్రశ్నించడమే కాదు.. చాందస్స వాదులు వేస్తున్న ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేసుకుని వారికి గట్టి పోటీ ఇవ్వాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా హేతువాదులు తమ పంథాను మార్చుకోవాలి తెలిపారు. హేతువాదులు ఎదుటి వారిని ప్రశ్నించడమే కాదు తమను తమను ప్రశ్నించుకోవాలి అన్నారు. ప్రశ్నించే వారి ప్రాతిపదికను ఎవరికి వారు నిర్మించుకుంటున్నారు అన్నారు.సోషల్ మీడియా వచ్చిన తర్వాత సమాచార వృద్ధి పెరిగింది అన్నారు. వార్తల వృద్ధి పెరిగినట్టే ఫేక్ న్యూస్ కూడా పెరిగింది అన్నారు. కొత్తగా మాట్లాడటం నేర్చుకోవాలిలన్నారు. సమాజంలో లింగ వివక్ష దారుణమైన స్థాయికి చేరుకుంటుంది అని ప్రముఖ పోషకాహార శాస్త్రవేత్త, విశ్రాంత డైరెక్టర్ గ్రేడ్ శాస్త్రవేత్త, జీవివి రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్. మెహబాత్ ఎస్ బాంజి అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మహతాబ్ బాంజి మాట్లాడుతూ.. సమాజాన్ని చెడు దారి నుండి మంచి దారిలో నడిపించడానికి ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. మానవ సంబంధాలు విచిన్నమవుతున్నాయని, బంధాలు, బంధుత్వాలు నిలబడటం లేదని తెలిపారు.విశ్వవిద్యాలయాలు నేడు తమ భావ స్వేచ్ఛను ప్రకటించే అవకాశం కూడా ఇవ్వడం లేదన్నారు. మహిళలకు కావాల్సిన కనీస ఆరోగ్య అవసరాలు, పోషకాహార సరిగా అందటం లేదని, ప్రభుత్వం ఫోకస్ చేయాలి అన్నారు. భారతదేశం డయాబెటిస్ కి రాజధానిగా మారింది అని, దీనికి కారణం పోషకాహార లోపమే అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులది కీలకమైన పాత్ర అని, విద్యార్థులకు సామాజిక స్పృహ కలించడానికి కృషి చేయాలి అన్నారు. ఒకప్పుడు విద్యా వ్యస్థలో నైతిక విలువలు తెలియ చెప్పే పాఠ్యపుస్తకాలు ఉండేవి.. కానీ ఇప్పుడు మళ్లీ వాటిని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీల స్వేచ్ఛను ప్రభుత్వం హరిస్తుందనీ, మనం ప్రస్తుతం కౌంటర్ రెవల్యూషన్ లో ఉన్నామన్నారు. మానవ సంబంధాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయనీ, కొత్త సమస్య వస్తే కొత్త కోర్సు వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జీవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాస్, కోశాధికారి వరప్రసాద్, సెక్రటేట్ సభ్యులు ఆనంద్ కుమార్, రాజా, రమాదేవి, పి.నాగరాజు ఎస్ కె. బురాన్, జెన్నీ, మల్లయ్య చారి, ఎండి అండాలి పాల్గొన్నారు.



నాచారం హెచ్ఎంటి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి ఉత్సవాలు జరిగాయి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు గోపాల్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

– తెలంగాణ వీణ/నాచారం:

## అన్నదాన కార్యక్రమంలో అంజన్న ...



**తెలంగాణవీణ/కీసర:** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాగారం మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కౌన్సిలర్ సబిత ఆంజనేయులు గౌడ్ పాల్గోన్నారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు జీవన్ , శ్రీను, నల్ల కృష్ణారెడ్డి , సంతోష్ , రవీంద్ర బాబు హర్ష లు పాల్గొన్నారు.

## రంగుల ప్లెక్సీలతో ముస్తాబైన గాంధీ భవన్





**తెలంగాణా వీణ/హైదారాబాద్:** హైద్రాబాద్‌లోని గాంధీ భవన్ రంగు రంగులతో ముస్తాబైంది. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ ఆదివారం లాంఛనంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా గాంధీ భవన్ ప్లెక్సీ లతో కలకల లాడుతుంది. రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుండి కాంగ్రెస్ నాయకులు మంత్రులు ఎమ్మెల్యే లు ఎం పి లు పెద్ద ఎత్తున హాజరు కావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. కాగా ఆయన తో పాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులు హాజరు కానున్నారని. స్వగ్రామం నిజామాబాద్ నుండి భారీ ఎత్తున తరలి వస్తున్నట్లు సమాచారం.

## పిల్లలు చిన్నతం నుండే స్వతహాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి : ప్రిన్సిపల్ ఆవుల పద్మ




**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** పిల్లలలో లీడర్ షిప్ క్వాలిటీస్ ను విద్యార్థి దశ నుండే నేర్పిస్తే , భవిష్యత్ లో వారు ఎన్నుకున్న రంగాలలో రాణిస్తారని కేర్ మోడల్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు. తిలక్ నగర్ లోని కేర్ మోడల్ హై స్కూల్ లో ఇన్వెస్టిట్యూర్ సెరిమోనీ ని నిర్వహించారు. క్రమశిక్షణ , ఏదైనా సమస్య వస్తే ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై పిల్లలకు సెమినార్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. పిల్లలకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి,ౢెలుపొందిన వారికి క్యాడర్ పదవిని అప్పగిం చామని తెలిపారు. చిన్నతం నుండే పిల్లలు స్వతహాగా ఆలోచించి,నిర్ణయాలు తీసుకొనేందు, వారిలో ఆత్మస్థైర్యం పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎ. రామచందర్ రావు,ప్రిన్సిపాల్ ఆవుల పద్మ లతోపాటు టీచర్లు శిరీష,మాన్సి జైన్,నిర్మల,వెన్నెల,ప్రశాంతి , విజయలక్ష్మి పాల్గొన్నారు.

## మతఛాందసవాదుల కుట్రటలను తిప్పికొడదాం: సీపీఐ





**తెలంగాణవీణ/కాప్రా:** హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాచరిక వ్యతిరేక పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా చిత్రీకరించే మత ఛాందసవాదుల కుట్రలను తిప్పికొడదామనీ సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ఎన్.బాలమల్లేష్ పేర్కొన్నారు. శనివారం ఇసీఐఎల్ లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సీపీఐ కార్యదర్శి సాయిగౌడ్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ రైతంగా పోరాట సభలో బాలమల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గోని ప్రసంగించారు. తెలంగాణ చరిత్రలోనూ పోరాటంతోను సంబంధంలేని మతోన్మాదశక్తులు మతం రంగును పులుముతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ప్రజాపీడకులైన దొరలు, దేశముఖోలకు మధ్య జరిగిన తెలంగాణ సాముధ పోట చరిత్రను వక్రీకరిస్తూ మతం రంగు అద్దుతున్నారనీ విమర్శించారు. తెలంగాణ 8 జిల్లాలు, మహారాష్ట్ర జిల్లాలు,కర్ణాటక జిల్లాలు కలిపి హైదరాబాద్ సంస్థానంగా ఏలుబడిలో ఉందేదన్నారు. ఈ ప్రాంతంలో ఉర్దూ మిడియం పాఠశాలలను నెలకొల్పారని తెలిపారు. ఈ ప్రాంతంలో మెజార్టీ ప్రజల భాష తెలుగు, తెలుగు బాషకు గౌరవం దక్కలేదన్నారు. దీనితో విద్యకు ప్రజలు దూరమైయ్యారనీ యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కలేదని విమర్శించారు. రానున్న కాలంలో తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్ల్ సహాయ కార్యదర్శులు శంకర్, శంకర్రావు, కిష్ణమూర్తి, రచ్చకిషన్, హరినాద్ రావు, మండలాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## సెల్ఫీ మోజులో ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న యువత

**తెలంగాణా వీణ/హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 14 :** యువతలో సెల్ఫీ పిచ్చి పెరిగిపోతోంది. సెల్ఫీలు దిగాలి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలి. వాటికి వచ్చే లైక్స్‌ను కామెంట్స్‌ను చూసి సంబరపడాలి. ఇందు కోసం కొందరు ఎంత దూరమైనా వెళ్తున్నారు. చివరికి ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారు. రీల్స్ మోజులో పడి ప్రాణాల మీదికి తెచ్చుకున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. తాజాగా ఇలాంటి ఓ ఘటన కాజీపేట కడిపికొండ రాంనగర్ సమీపంలో రైల్వే ట్రాక్ పై ఆగివున్న గూడ్స్ రైలు మీద ఎక్కి సెల్ఫీలు దిగుతూ రీల్స్ చేస్తున్న క్రమంలో హై టెన్షన్ విద్యుత్ ఘాతానికి గురై 70% కాలిన గాయాలతో చికిత్స నిమిత్తం ఎంజీఎం కు 108 లో తరలించారు.



# తరలిద్దాం.. తరలిపోదాం..!

### - నేడే పీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం...

### - నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి పిలుపు



**తెలంగాణవీణ/కాప్రా:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి పెద్ద సంఖ్యలో తరలిపోదామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ ఈనెల 15న పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా ,ఏఎస్ రావు నగర్ ,చెర్లపల్లి ,హౌసింగ్ బోర్డు కాలనీ ,మల్లాపూర్ 5 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. చెర్లపల్లి శ్రీకృష్ణ కన్వెన్షన్ లో జరిగిన సమావేశానికి పార్టీ నియోజకవర్గం ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి ప్రతి డివిజన్ నుంచి పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కొత్త అధ్యక్షుడి సలహాలు, సూచనలతో మనమంతా పార్టీ కోసం పని చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సైతం ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూడా మన మీదనే ఉంటుందన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పావని రెడ్డి గారు ,ధనపాల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, కొత్త అంజిరెడ్డి, సీతారాం రెడ్డి, గడ్డం యాదగిరి, డివిజన్ అధ్యక్షులు కే నాగ శేషు, కేశెట్టి ప్రసాద్, సింగిరెడ్డి వెంకటరెడ్డి, హెచ్ బి కాలనీ ,జనరల్ సెక్రెటరీ ఉదయ్ మల్లాపూర్, కే సాయి గౌడ్,,యూత్, ప్రశాంత్ గౌడ్, రవితేజ, రాజేష్ కాంగ్రెస్ నాయకులు, విఠల్ నాయక్, పూర్ణ యాదవ్, మల్లారెడ్డి, మురళి, జ్యోతి, ఎం శ్రీకాంత్, రాజు, భూపాల్ రెడ్డి, అజీజ్, బి నరసింహ, టి అనిల్ కుమార్, మేదరి రామలింగం, సింగం కిరణ్, కరీముల్లా, హీరలాల్, వంశీ, సర్ఫ రాజ్, జెమిని, జమీల బేగం, జానీ బాయ్, ఎస్వి కిట్టు, ఎం బాలరాజ్, కే బాలరాజ్,మనోహర్, శైలజ, లు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా ఆర్యవైశ్య ప్రతినిధులు

**తెలంగాణ వీణ/కాప్రా:** కాప్రా మండలంలోని వాసవి శివ నగర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు శనివారం సందర్శించారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు చెట్టు విరిగి ఆలయంలోని రేకుల షెడ్డు కూలిపోయింది.సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకొని ఆర్యవైశ్య మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బెల్దే రమేష్ గుప్తా,బచ్చు నాగేష్ గుప్తాలు దేవాలయాన్ని సందర్శించారు.ఆలయ కమిటీ చైర్మన్ దాచా అశోక్ గుప్తా కోరిక మేరకు షెడ్డు కు అవసరమైన రేకులను దేవాలయానికి అందజేస్తానని బచ్చు నగేష్ గుప్తా ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బెల్లి రమేష్ గుప్తా,బచ్చు నాగేష్ కుమార్ గుప్తా,బల్లి శ్రీనివాస్ గుప్తా,చక్రపాణి గుప్తా,పెద్ది మురళి గుప్తా,దాచా అశోక్ గుప్తా,కాప్రా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేణిగుంట బాల మహేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.






# సామాజిక మాధ్యమం లేకపోతే సమాజం అంధకారమే...

- సామాన్యుడి గొంతుకగా సోషల్ మీడియా
- ఆన్ లైన్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్



**తెలంగాణవీణ/హైదరాబాద్ :** భావ ప్రకటన స్వేచ్ఛను ఎవరూ హరించలేరని, సామాన్యుల గొంతుకగా ఉన్న ఆన్ లైన్, సామాజిక మాధ్యమంపై పాలకుల అణచివేత సరైంది కాదని పలువురు వక్తలు అన్నారు. సమాజానికి సోషల్ మీడియా అవసరం ఎంతో ఉందని వారు అభిప్రాయ పడ్డారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ ఆన్ లైన్ జర్నలిస్ట్స్ (టీయూఓడబ్ల్యూజే) ఆధ్వర్యంలో "ఆన్ లైన్ జర్నలిజం–భవిష్యత్తు–సవాళ్ళు"అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. యూనియన్ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ సమావేశంలో మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు, ప్రొఫెసర్ ఖాసీం, సీనియర్ పాత్రికేయులు,కేంద్ర సమాచార కమీషన్ మాజీ ఛైర్మన్ మాడభూషి శ్రీధర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, సీనియర్ జర్నలిస్టు తెలంగాణ విఠల్, తెలంగాణ జర్నలిస్ట్స్ ఫోరం అధ్యక్షులు పల్లె రవి కుమార్, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీయూడబ్ల్యూ జే నాయకులు ఇస్మాయిల్, రమణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సోషల్ మీడియా దేశవ్యాప్తంగా విస్తరించిందని, దేశ భవిష్యత్తు సోషల్ మీడియా చేతిలో ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. డిజిటల్ మీడియా వేదికగా జర్నలిస్టులు పని చేస్తున్నారని, కొత్త మీడియాను ప్రోత్సాహించాలి గానీ, అణగదొక్కే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేయకూడదని పలువురు ప్రముఖులు సీనియర్ జర్నలిస్టులు కోరారు. సోషల్ మీడియా లేకపోతే సమాజం అందకారమవుతుందని, పాలకుల అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట ఉండదని అన్నారు. ఆన్ లైన్ మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి చట్టబద్దత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు ప్రేమ మాలిని, కోనేరు రూపావని, యోగి, భద్ర, ముద్దం స్వామి పాల్గొన్నారు.

# మూసి పరివాహక ప్రాంతంలో బఫర్ జోన్ నాలా పరిధిలోకి రాకున్నా అనవసరంగా ఇక్కడున్న వందలాది ఇళ్ల యజమానులకు రెవెన్యూ అధికారులు భయాబ్రాంతులకు గురి



**తెలంగాణవీణ/హైదరాబాద్ :**మూసి పరివాహక ప్రాంతంలో బఫర్ జోన్ నాలా పరిధిలోకి రాకున్నా అనవసరంగా ఇక్కడున్న వందలాది ఇళ్ల యజమానులకు రెవెన్యూ అధికారులు భయాబ్రాంతులకు గురి చేస్తున్నారని ఈ విషయంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ జిల్లా, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలకు ఫిర్యాదు చేస్తామని గోశామహల్ బిఆర్ఎస్ నాయకుడు ఎమ్ ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. జంగల్ విఠోభా దేవాలయం పరిసరాల్లో ఉన్న ఇండ్లను ఎలా కులుస్తారని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ గారు వందల ఏళ్ల క్రితం ఇళ్లు కట్టుకున్న ఇళ్లను ఎట్టి పరిస్థితుల్లో కూల్చబోమని కేవలం నిర్మాణ దశలో ఉన్నటువంటి షెడ్లు, ఇళ్లను కూల్చివేస్తామని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే వారం రోజుల క్రితం నాంపల్లి ఎమ్మార్వో, ఇరిగేషన్ అధికారులు పోలీసు బందోబస్తుతో బడేమియా పెట్రోల్ పంపు, ఉస్మాన్ షాహీ , గౌలిగూడ, సీబీఎస్ ప్రాంతాలు బఫర్ జోన్ పరిధిలోకి వస్తాయని రోడ్డు నుంచి 50 మీటర్ల మేరకు తొలగింపులు. చేపడుతామని ఈ ప్రాంతంలో ఉన్న వందలాది ఇళ్ల యజమానులకు అధికారులు చెప్పడంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఈ ప్రాంతాలు బఫర్ జోన్ పరిధిలోకి రావని కేవలం రెవెన్యూ అధికారులు ఇక్కడున్న ఇంటి యజమానులను భయాబ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఎమ్మార్వో గారికి గతంలో ఇక్కడ కొంతమంది బిల్డర్లు కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసిన ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కావాలంటే వాటి వివరాలను తాము ఇస్తామని... అంతే కాని పేదల ఇండ్లను కులుస్తామంటే ఊరుకోమని... బిఆర్ఎస్ పార్టీ తరుపున పేద ప్రజలకు అండగా ఉంటామని అన్నారు.జ్ఞన్ బాగ్ కాలనీ లో ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలపై చర్యలు తీసుకోలేదని , బేగంబజార్ లో హౌసింగ్ బోర్డు ప్రాపర్టీ పై నిర్మాణాలు , సూర్య మహాల్ స్లామ్ కోట్ల రూపాయల ప్రాపర్టీ ఎమ్మార్వ్ కు కనిపించడం లేదని ఆరోపించారు. సీనా హెూటల్ పక్కన ఉన్న నాలను మూసివేసి , వాటిపై బిల్డింగ్ కట్టిన ఘనత ఈ బిల్డర్ లది అని అన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా , వందేళ్లగా అక్కడ నివసి స్తున్న ప్రజల పై పడటం భావ్యం కాదన్నారు. ఈ విషయంలో అధికారులు వెనక్కు తగ్గకపోతే , బిఆర్ఎస్ పార్టీ తరుపున పోరాటం చేస్తామన్నారు. అక్రమ బిల్డర్ లకు అధికారులు అండగా ఉంటే , ప్రజల తరపున తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. త్వరలో ఈ విషయమై ఇక్కడి బస్తీవాసులతో కలిసి, హైడ్రా కమిషనర్, కలెక్టర్ ను కలవడం తో పాటు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలవనున్నట్లు ఆనంద్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి టిఎస్ఎస్ యుద్ధ భేరి మహాసభ విజయవంతం చేయండి...




**తెలంగాణ వీణ/ఓయూ:** సంక్షేమ హాస్టల్లకు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, మెస్ చార్జీలు 15 వందల రూపాయల నుండి 4 వేలకు పెంచాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెల్లి మహేష్ కుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై నవంబర్ 22న హనుమకొండ లో నిర్వహించే విద్యార్థి యుద్ధభేరి మహాసభ కరపత్రాన్ని హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ మాట్లాడుతూ విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వాలు విద్యపై వివక్ష చూపితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ తెలంగాణ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అన్ని గురుకులాలకు వెంటనే పూర్తిస్థాయి ప్రిన్సిపల్స్ లను నియమించాలని డిమాండ్ చేశారు.టి ఎస్ ఎస్ ఏ వ్యవస్థాపక అధ్యక్షుడు కూరెల్లి మహేష్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని,పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని గురుకులాలకు వెంటనే పూర్తిస్థాయి ప్రిన్సిపల్ లను నియమించాలని,సంక్షేమ హాస్టల్స్ గురుకులాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మిట్ చేయా లని,నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గందమల్ల శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాట్లవత్ నారాయణనాయక్ రాష్ట్ర కోశాధికారి, యనమల్ల ప్రవీణ్ గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్, నిర్మల సతీష్ గ్రేటర్ హైద రాబాద్ జాయింట్ సెక్రటరీ, కూరల ఉదయ్కుమార్ గ్రేట్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ, బి యోగేష్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు, జీ ఉదయ్ కుమార్, సిహెచ్ బాబు, ఈ శివ, శివాజీ, సురేష్, నాగరాజు, నవీన్, భీమేష్, శ్రీనాథ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గోరిగే నర్సింహ కురుమ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ



**తెలంగాణ వీణ/నాచారం:**వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చిన్నక్రాంతి కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపం ఆవరణలో జి ఎన్ కె కన్స్ట్రక్షన్ అదినేత గోరిగే నర్సింహ కురుమ ఆధ్వర్యంలో శుక్రవారం మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్,కొత్త రవి గౌడ్,ప్రభాకర్ గౌడ్, విక్రమ్ గౌడ్, మురళి గౌడ్,శివ శంకర పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించి మహా అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు.ముఖ్య అతిధులను గోరిగే నర్సింహ కురుమ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రాజు,నిలుగొండ వెంకటేష్ గౌడ్ కొలుకులపల్లి శ్రీనివాస్ బాపిరాజు, విక్రమ్ గౌడ్, వీరమల్ల శివ పటేల్, సంజీవ్,రామరాజు,ఆర్ల ప్రవీణ్ ,ఉమేష్, రాజేందర్ రెడ్డి మల్ల మల్లేష్ కురుమ,సంతోష్ కుమార్, రాంరెడ్డి, శ్రీనివాస్ చారి రవీందర్, నవీన్ రెడ్డి,ప్రవీణ్ యాదవ్,మల్లేష్ కురుమ,శ్రీధర్ యాదవ్, సతీష్, యకస్వామి కురుమ,బీసు నరేష్ గౌడ్, ఉమేష్, శివరాత్రి నరేష్లు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు. అన్నదాత అధ్యక్షులు భూపాల్ రెడ్డి..



**తెలంగాణ వీణ/తార్నాక:** హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు. కమిటీ అధ్యక్షులు కొట్టం భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ గౌడ్,రఘు,అర్జున్,చిన్ని క్రిష్ణ,శ్రీను, శ్రీధర్,సాయికుమార్,బాబు జీ,వినోద, ప్రశాంత్, కొట్టం వినోద,రామ, పి రామ,ఝాన్సి,మంజు,సరోజ,సృజన,అనుష, జసిక, ధన ప్రసన్న తదితరులు పాల్గొన్నారు



## వినాయక నవరాత్రి ఉత్సవాలు పాల్గొన్న ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి



**తెలంగాణ వీణ/ఓయూ:** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా రామంతపూర్ గణపతి మండపాన్ని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి దర్శనం చేసుకున్నారు. అనంతరం గణపతి ఉత్సవ కమిటీ వారు జేఏసీ చైర్మన్ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ హిందువులు ఏ కార్యక్రమం చేసిన ముందుగా గణపతి పూజ తోనే ప్రారంభిస్తారని గుర్తు చేశారు. ఈ నవరాత్రులు అందరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజించి చివరి రోజున గంగమ్మ ఒడిలోకి చేరుస్తారు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వినాయకుని కోరుకున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ ,కరాటే రాజు,చిన్ని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి






**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** వినాయక నగర్ డివిజన్ వినోబా నగర్ లో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజలక్ష్మి, శ్రీ గంగ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బిర్రు బాలమల్లయ్య, గణేష్ మండపాన్ని దర్శించుకుని గణేష్ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యకారం కార్పొరేట్ రాజ్యలక్ష్మి ప్రారంభించారు.. ఈ అన్నదానంలో ప్రముఖ సంఘసేవకులు సెర్లఅనిల్ ఆశా, చారి, నర్సింగ్ రావు ,రాంచరణ్ , జగదీష్గౌడ్ , ఎం నర్సింగ్ రావు,శివకుమార్,ప్రదీప్,కాలనీవసూలు పాలుగొన్నారు.

## ఆర్కే నగర్లో గణేష్ మండపంలో గణపతికి ప్రత్యేక పూజలు

**- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**తెలంగాణవీణ/మల్కాజ్గిరి:** మల్కాజ్గిరి పరిధిలోని ఆర్ కె నగర్ లో ఏర్పాటు చేసిన మండపంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, జిఎన్వి సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, సంపత్ గౌడ్, చెన్నారెడ్డి, కన్నా, అజాం, ఇస్తారి, నిర్వాహకులు రాగం రాజు యాదవ్, ప్రసాద్ యాదవ్, శ్రీధర్ ముదిరాజ్,సాయి ముదిరాజ్, హేమంత్ పటేల్లు పాల్గొన్నారు.

## గాంధీ పార్క్లో నిగణేష్ మండపంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ప్రత్యేక పూజలు


**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** మల్కాజ్గిరి గాంధీ పార్కులో చెన్నై గౌడ్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్ జిఎన్వి సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, సంపత్ గౌడ్, వినోద్ యాదవ్, బాబు, సత్యనారాయణ, సిరిగిరి రాజు, కొండ గౌడ్, నరేందర్ గౌడ్, మహేందర్ గౌడ్, చెన్నారెడ్డి, కన్నా, అజాం, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.



# మదర్ డైరీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్ రెడ్డి

- అభినందనలు తెలిపిన మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,గుడిపాటి మధుసూదన్ రెడ్డి నల్లగొండ–రంగారెడ్డి పాల ఉత్పత్తిదారులు పరస్పర సహాయ సహకార సంఘం మదర్ డైరీ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎనికైయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్లుభవనాలు,సినిమాటోగ్రఫీ, శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.కాగా గుడిపాటి మధుసూదన్ తో పాటు మిగతా డైరెక్టర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బలపరిచి ఆరుగురిని డైరెక్టర్లుగా అత్యధిక మెజార్టీ గెలిపించుకొని ఈరోజు ఛైర్మన్ గా గుడిపాటి మధుసూదన్ ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ. ఉమ్మడినల్లగొండ –రంగారెడ్డి మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆరుగురు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు,అదేవిధంగా మదర్ డైరీ ఛైర్మన్ గా మధుసూదన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకుందుకు,డైరెక్టర్లకు, పాల ఉత్పత్తిదారుల ఛైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గెలిచిన ఐదు డైరెక్టర్లకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికలకు సహకరించిన ఉమ్మడి నల్లగొండ గౌరవ మంత్రులకు,ఎమ్మెల్యేలకు,ఎంపీ కు,ఎమ్మెల్సిలకు, ఆలేరు కాంగ్రెస్ శ్రేణులకు,మండల,పట్టణ మున్సి పల్ కౌన్సిల ర్లకు, ప్రజాప్రతినిధులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెఆర్ నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతుందని సమస్య పరిష్కరించాలని స్థానికులు కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే ఓవర్ ఫ్లో అవుతున్న ప్రాంతాన్ని పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బాబు సత్యనారాయణ సంపత్ రావు కిషోర్ తోపాటు స్థానికులు నర్సింగ్ రావు నరసింహ సత్యమ్మ విజయ్ కుమార్ లలిత శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో లక్ష పుష్పార్చన





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామీ దేవాలయంలో ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీ స్వామి వారి ఆలయ ముఖ మండపం ఆవరణలో వైభవంగా అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఆలయ ఈఓ భాస్కరరావు,సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండపైన సంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా అన్నమయ్య కళా సమితి బృందం (నకిరేకల్) వారిచే భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించారు.

– తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:



మయూరి నాట్య కళాక్షేత్రం (అరుణ) బృందం హనుమకొండ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించబడింది.

– తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట



## సహకార సంఘం మధర్ డైరీ ఛైర్మన్‌గా గుడిపాటి మధుసూదన్ రెడ్డి





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** రంగారెడ్డి.నల్లగొండ. పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం మధర్ డైరీ.నర్మూల్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రోడ్లు భవనాలు.సినీ ఆటోగ్రాఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ నాయత్వములో జరిగిన 6 గురు డైరెక్టర్ల ఎన్నికల్లో 6కి.6 రు గెలిచిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అందరూ కలసి ఛైర్మన్‌గా ఎన్నిక అయిన గుడిపాటి మధుసూదన్ రెడ్డి ఈ ఎన్నిక చేసిన పాల ఉత్పత్తిదారుల ఛైర్మెన్ లకు మరియు కాంగ్రెస్ కార్యకర్తలకు అందరికీ ధన్యవాదాలు తెలిపిన ఆలేరు ఎమ్మెల్యే. ప్రభుత్వ విప్. బీర్ల ఐలయ్య గారు అదేవిధంగా ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

## 'మూలం 'సంత'కు విశేష స్పందన




**తెలంగాణ వీణ/తార్నాక:** గ్రామ భారతి,సిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం తార్నాకలోని మర్రి కృష్ణా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన 'మూలం సంత' (లెట్స్ గో బ్యాక్ టు రూట్స్)కు స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. దీనికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారు 60 మంది రైతులు, ఉత్పత్తిదారులు వ్యవసాయాధారిత ఉత్పత్తులతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. వనమూలికలతో తయారు చేసిన దవా చాయ్, గానుగ నూనె. గోవు ఆధారిత ఉత్పత్తులు. సేంద్రీయ ఎరువులు, ఆరోగ్యకర మిల్లేట్ ఆహారం. వివిధ రకాలైన విత్తనాలు, చేనేత వస్త్రాలు ఇలా పలురకాలైన వస్తువులను ఈ సంతలో విక్రయానికి అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సమావేశంలో వనవాసి కళ్యాణ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు గురువింద రామచంద్రయ్య, సిఎస్ఆర్ ఫౌండేషన్ కృష్ణారెడ్డి, గ్రామభారతి ప్రతినిధులు ఆకుతోట రామారావు తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని దాని అనుబంధ కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. మన సంస్కృతికి ప్రతీకలైన వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉత్పత్తిదారులు. వినియోగదారుల మధ్య వారధిగా ప్రకృతి మేళాలు, సంతల నిర్వహిస్తూ పాత వాటిని మరి నూతనంగా ఇప్పటి సమాజానికి పరిచయం చేస్తున్న నిర్వాహకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, రాజమౌళి, మల్లేశం తదితరులున్నారు.



## గణేష్ మండపాలను సందర్శించిన బిజెపి సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్





**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోష్ మా కాలనీ ,హనుమాన్ నగర్ ,ఆండాల్ నగర్, భరత్ నగర్ ,ప్రగతి నగర్ ,విఘ్నేశ్వర కాలనీ ,శంకరయ్య కాలనీ, ఆర్కే హెచ్ కాలనీ, నేరేడ్మెట్ పివి సూర్య నగర్ లోని వివేద గణేష్ మండపాలని మల్కాజ్గిరి బిజెపి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు చంద్రశేఖర యాదవ్ ఘ నంగా సన్మానించారు.



6 9 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL



## బాగానే ఉన్నా.. కానీ ఇప్పట్లో ఆడలేను'

స్పెయిన్ దిగ్గజం రాఫెల్ నాదల్ చేసిన వ్యాఖ్యలు అతడి అభిమానులను కలవరపెడుతున్నాయి. ఫెదరర్ మాదిరే రాఫెల్‌నూ ఇక టెన్నిస్ కోర్టులో చూడలేమా అని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాగా నాదల్ లేవర్ కప్ టెన్నిస్ టోర్నీ నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. వచ్చే వారం నుంచి బెర్లిన్ వేదికగా ఈ టెన్నిస్ టీమ్ టోర్నీ జరగనుంది.అయితే, గత కొంతకాలంగా గాయాలతో సతమతమవుతున్న నాదల్ ఈ ఏడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో మూడింట పాల్గొనలేదు. చివరగా ప్యారిస్ ఒలింపిక్స్‌లో బరిలోకి దిగిన 38 ఏళ్ల నాదల్... నిరాశపరిచాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో సెర్బియా స్టార్ జొకోవిచ్ చేతిలో ఓడి ఇంటిబాట పట్టాడు. లేవర్ కప్ టోర్నీతో తిరిగి వస్తాడని భావించిన అభిమానులకు షాకిచ్చాడు.'వచ్చే వారం జరగనున్న లేవర్ కప్‌లో ఆడలేకపోతున్నా. ఇది టీమ్ ఈవెంట్. జట్టుకు ఏది మంచో అదే చేయాలి. టీమ్‌ను విజయ తీరాలకు చేర్చగల ఆటగాళ్లు ఉండటం ముఖ్యం అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా. మానసికంగా నేనేమీ ఇబ్బందిపడటం లేదు. ప్రస్తుతం ఇంట్లోనే ఉన్నాను.వీలైనంత వరకు ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తూనే ఉన్నాను. అయితే, ఇప్పటికిప్పుడు కోర్టులో దిగే పరిస్థితి మాత్రం లేదు. అందుకే తప్పుకొంటున్నా. ఒలింపిక్స్ వరకు ఆడతానని చెప్పాను. ఇక ఇప్పుడు ఏం జరుగబోతుందో చూడాలి' అని నాదల్ పేర్కొన్నాడు. లేవర్ కప్‌నకు దూరం కావడానికి ప్రధాన కారణం చెప్పకపోయినా... గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.అయితే, అదే సమయంలో త్వరలోనే రిటైర్మెంట్ కాబోతున్నాననే సంకేతాలు ఇస్తున్నాడనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. కాగా స్విట్జర్లాండ్ దిగ్గజ ఆటగాడు ఫెదరర్ 2022 లేవర్ కప్ అనంతరమే కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇక.. పురుషుల సింగిల్స్‌లో 22 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ సాధించిన నాదల్... ఇటీవల యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లో కూడా గాయం కారణంగానే బరిలోకి దిగలేదన్న విషయం తెలిసిందే.

# విరాట్ కోహ్లీనే నా క్రష్..




బాలీవుడ్ నటి అనన్య పాండేకి క్రికెట్‌పై ఉన్న ప్రేమ, ఇష్టం అందరికీ తెలిసిందే.. ఆమె ఐపీఎల్ సమయంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ కి మద్దతుగా కనిపించింది.అనన్య ఇటీవల భారత యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి ఒక యాడ్‌లో నటించింది. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 2019 సంవత్సరంలో అనన్య సినీ ఇండస్ట్రీలో అరంగేట్రం చేసింది. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2తో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమాలో శ్రేయ రంధవా అనే పాత్రలో నటించింది.అయితే.. టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ తన సెలబ్రిటీ క్రష్ అని అనన్య పాండే చెప్పింది. కోహ్లీ తన ఫేవరెట్ క్రికెటర్ అని ఆమె చెప్పుకొచ్చారు. 'కాల్ మీ బే' ప్రమోషన్లలో భాగంగా అనన్య ఈ వ్యాఖ్యలు చేశారు. 'కోహ్లీ గ్లోబల్ ఐకాన్. ఆయనలో ఏదో తెలియని శక్తి ఉంది. విరాట్‌లోని నాయకత్వ లక్షణాలు, జట్టును నడిపించిన తీరు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి' అని ఆమె పేర్కొన్నారు.అనన్య పాండే తాను ఇటీవల నటించిన యాడ్‌లో శుభ్‌మన్ గిల్ పేరును చెప్పలేదు. ఎందుకంటే.. ఈ యాడ్ తర్వాత వీరి మధ్య ఎఫైర్ ఉందంటూ సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. మరోవైపు.. హార్దిక్ పాండ్యా పేరును కూడా చెప్పలేదు. ఇటీవలే.. అనంత్ అంబానీ వివాహ వేడుకలో ఆమె మాట్లాడుతూ.. హార్దిక్ గొప్ప ఆల్ రౌండర్ అని చెప్పుకొచ్చింది. భారత్‌కు టీ20 ప్రపంచ కప్ 2024 టైటిల్ తీసుకొచ్చిన రోహిత్ శర్మ పేరు కూడా అనన్య చెప్పలేదు.

# ఒకవేళ టీమిండియా మా దేశానికి రాకపోతే: పాక్ మాజీ క్రికెటర్

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)ని ఉద్దేశించి పాకిస్తాన్ మాజీ కెప్టెన్ మొయిన్ ఖాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడేందుకు టీమిండియాను పాకిస్తాన్‌కు పంపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉండవచ్చని పేర్కొన్నాడు.అంతర్జాతీయ క్రికెట్ మండలి నిర్ణయాలనైనా కనీసం గౌరవించాలని హితవు పలికాడు.తటస్థ వేదికను ఏర్పాటు చేయాలి!వన్డే ఫార్మాట్ మెగా టోర్నీ చాంపియన్స్ ట్రోఫీ తాజా ఎడిషన్ ఆతిథ్య హక్కులను పాకిస్తాన్ దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా బీసీసీఐ టీమిండియాను అక్కడకు పంపించే పరిస్థితి కనబడటం లేదు. ఈ నేపథ్యంలో భారత జట్టు ఆడే మ్యాచ్‌లకు తటస్థ వేదికను ఏర్పాటు చేయాలని బీసీసీఐ ఇప్పటికే ఐసీసీకి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.లాహోర్‌లోనే రోహిత్ సేన మ్యాచ్‌లన్నీ!అయితే, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మాత్రం టీమిండియాకు సైతం తమ దేశంలోనే ఆతిథ్యం ఇస్తామని.. టోర్నీ నిర్వహణలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఐసీసీకి చెప్పినట్లు ఆ దేశ మీడియా పేర్కొంది. అంతేకాదు.. లాహోర్‌లోనే రోహిత్ సేన మ్యాచ్‌లన్నీ నిర్వహిస్తామని సంకేతాలు ఇచ్చినట్లు తెలిపింది. ఈ క్రమంలో ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జాఫ్రీ అలార్డిస్ సైతం టోర్నీ వేదికను మార్చే ఉద్దేశం లేదని చెప్పడం గమనార్హం.ఇకపై పాకిస్తాన్ కూడా అదే పద్ధతిలోఈ నేపథ్యంలో బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో మొయిన్ ఖాన్ మాట్లాడుతూ.. "బీసీసీఐ ఐసీసీ ఆదేశాలను తప్పక గౌరవించాలి. ఒకవేళ వాళ్లు అలా చేయనట్లయితే.. ఇకపై పాకిస్తాన్ కూడా అదే పద్ధతి అనుసరిస్తుంది.భవిష్యత్తులో ఇండియాలో జరుగబోయే ఈవెంట్లలో పాల్గొనదు. నిజానికి టీమిండియా క్రికెట్ దిగ్గజాలు బీసీసీఐకి సలహాలు ఇవ్వాలి. ఆటను, రాజకీయాలను వేరుగా చూడమని చెప్పాలి. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులు భారత్-పాకిస్తాన్ మ్యాచ్ చూడాలని ఆశపడుతున్నారు.అది కేవలం పాకిస్తాన్‌కు మాత్రమే కాదు.. ఆటకు కూడా ఎంతో మేలు చేస్తుంది. కాబట్టి టీమిండియా ఇక్కడికి వస్తేనే బాగుంటుంది" అని అభిప్రాయపడ్డాడు. ఇదిలా ఉంటే.. ఐసీసీ టోర్నీని నిర్వహించేందుకు వివిధ స్టేడియాల్లో పీసీబీ చేపట్టిన మరమ్మత్తు పనులు ఇంకా పూర్తికానేలేదు.:నా కుమారుడికి అవకాశాలు ఇస్తారనుకున్నా: పాక్ మాజీ కెప్టెన్



## ప్రథమ్ సింగ్, తిలక్ వర్మ సెంచరీలు..

# యువ ఆటగాళ్ల విధ్వంసం




ఒకవైపు చెన్నైలో జరగనున్న టెస్టు సిరీస్ కోసం టీమిండియా చెమటోడ్చుతుంటే.. మరోవైపు దులీప్ ట్రోఫీలో భారత యువ ఆటగాళ్లు ధీటుగా రాణిస్తున్నారు. దేశవాళీ టోర్నీ రెండో రౌండ్ ప్రారంభమైంది. ఇండియా , ఇండియా మధ్య గట్టి పోటీ కనిపించింది. ఇండియా , ఇండియా తలపడుతున్నాయి. శనివారం భారత్ ముందు 488 పరుగుల లక్ష్యం ఉంది. ఈ క్రమంలో.. స్టంప్స్ సమయానికి యష్ దూబే15 పరుగులతో నాటౌట్‌గా ఉండగా, రికీ భుయ్ 44 పరుగులతో క్రీజులో ఉన్నారు. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ డి స్కోరు 62/1 ఉంది. మరోవైపు.. భారత్ బి, భారత్ సి మధ్య బలమైన పోటీ నడుస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ బి 101 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 309 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు 216 పరుగుల వెనుకంజలో ఉంది.మయాంక్ అగర్వాల్ నేతృత్వంలోని ఇండియా ఎ జట్టు భారత్ డిపై పైచేయి సాధించింది. శనివారం ప్రథమ్ సింగ్, తిలక్ వర్మ సెంచరీ లతో చెలరేగారు. భారత్ ఎ రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన ప్రథమ్ సింగ్ 12 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 122 పరుగులతో బలమైన ఇన్నింగ్స్ ఆడాడు. మరోవైపు.. తిలక్ వర్మ తొమ్మి ది ఫోర్ల సహాయంతో 111 పరుగులు సాధించాడు. తిలక్ ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో ఇది ఐదో సెంచరీ. ప్రస్తుతం నాటౌట్‌గా ఉన్న అతను శాశ్వత్ రావత్ (64 పరుగులు)తో కలిసి క్రీజులో ఉన్నాడు. అనంతపురంలో జరుగుతున్న రెండో మ్యాచ్‌లో భారత్ బి పరిస్థితి కష్టాల్లో ఉన్నట్లు కనిపిస్తోంది. అభిమన్యు ఈశ్వరన్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 309/7 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ 12 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 143 పరుగులు చేసి నాటౌట్‌గా ఇంకా పోరాడుతున్నాడు. రాహుల్ చాహర్ (18లి పరుగులు) అతనికి మద్దతుగా ఉన్నాడు. నారాయణ్ జగదీషన్ 70, సర్ఫరాజ్ ఖాన్ 16, రింకూ సింగ్ 6, నితీష్ కుమార్ రెడ్డి 2, వాషింగ్టన్ సుందర్ 13, సాయి కిషోర్ 21 పరుగులు చేశారు.

## నువ్వికమారవా?.. కాస్త ఓపిక ఉండాలి.. టెస్టుల్లో చోటు కష్టమే!



టీమిండియా యువ బ్యాటర్ రియాన్ పరాగ్ దులిప్ ట్రోఫీ-2024లో ఆకట్టుకోలేకపోతున్నాడు. ఇన్నింగ్స్‌ను మెరుగ్గా ఆరంభిస్తున్నా.. వాటిని భారీ స్కోర్లుగా మలచడంలో విఫలమవుతున్నాడు.నిర్లక్ష్య ఆట తీరుతో వికెట్ పారేసుకుంటున్నాడనే విమర్శలు ఎదుర్కొంటున్నాడు. కాగా అసోంకు చెందిన ఆల్‌రౌండర్ రియాన్ పరాగ్.. ఈ రెడ్‌బాల్ టోర్నీలో ఇండియా-'ఎ' జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు.తొలి మ్యాచ్‌లో ఇలాతాజా ఎడిషన్‌లో భాగంగా ఇండియా-'ఎ' తొలుత బెంగళూరు వేదికగా ఇండియా-'బి'తో మ్యాచ్ ఆడింది. ఇందులో రియాన్ చేసిన స్కోర్లు 30, 31. ఇక ప్రస్తుతం అనంతపురంలో ఇండియా-'ఎ' తమ రెండో మ్యాచ్ ఆడుతోంది. ఇందులో భాగంగా ఇండియా-'డి' జట్టుతో తలపడుతోంది. మ్యాచ్‌లో జట్టు పటిష్ట స్థితిలో ఉన్నప్పటికీ.. విశ్లేషకులు మాత్రం రియాన్ పరాగ్ ఆట తీరుపై పెదవి విరుస్తున్నారు.వేగం పెంచి వికెట్ సమర్పించుకున్నాడుతొలి ఇన్నింగ్స్‌లో 29 బంతుల్లోనే 5 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 37 పరుగులు చేసిన రియాన్.. మంచి జోష్‌లో కనిపించాడు. అయితే, కాస్త ఆచితూచి ఆడాల్సిన చోట వేగం పెంచి వికెట్ సమర్పించుకున్నాడు. అర్ష్‌దీప్ బౌలింగ్‌లో దేవ్‌దత్ పడిక్కల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లోనూ పాత కథే పునరావృతం చేశాడు.ఇండియా-'ఎ' శతక ధీరుడు, ఓపెనర్ ప్రథమ్ సింగ్(122) అవుట్‌కాగా.. అతడి స్థానంలో క్రీజులోకి వచ్చాడు రియాన్ పరాగ్. తిలక్ వర్మ(111 నాటౌట్)తో కలిసి మెరుగైన భాగస్వామ్యం నెలకొల్పే అవకాశం ఉన్నా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. పరిమిత ఓవర్ల మాదిరే దూకుడుగా ఆడి మరోసారి తక్కువ స్కోరుకే వెనుదిరిగాడు.

# ఫుట్‌బాల్ సమాఖ్య అధ్యక్షుడికి బెదిరింపు ఫోన్.. ఎఫ్ఐఆర్ నమోదు

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆలిండియా ఫుట్‌బాల్ సమాఖ్యఅధ్యక్షుడు కల్యాణ్ చౌబేకు ఢిల్లీ పోలీసులను ఆశ్రయించాడు.ఓ ఆగంతుకుడు తనకు ఫోన్ చేసి చంపేస్తానని బెదిరించాడని ఆయన ఫిర్యాదు చేశాడు. అంతేకాదు తన ఆస్తులను ధ్వంసం చేయడంతో పాటు కుటుంబ సభ్యులకు కూడా హానీ చేస్తానని సదరు వ్యక్తి ఫోన్‌లో హెచ్చరించాడని కల్యాణ్ తెలిపాడు.దాంతో, కేసు నమోదు చేసుకున్న ద్వారకా సెక్టార్ 23 పరిధిలోని పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆ కాల్ చేసింది ఎవరు? అనేది తేల్చేందుకు టెలికామ్ శాఖ సహాయం తీసుకుంటున్నారు.



ఎఐఎఫ్ఎఫ్ చీఫ్ తెలిపిన వివరాల ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అందులో.. 'మా ఆఫీస్‌కు సెప్టెంబర్ 10వ తేదీన ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12:30 మధ్య బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. ఆ ఫోన్‌ను క్రితికా రత్తన్ అనే ఆఫీసర్ ఎత్తాడ'ని ఏఐఎఫ్ఎఫ్ అధ్యక్షుడు తమకు చెప్పినట్టు పోలీసులు వెల్లడించారు.


GS9TV తెలుగు

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811

9703024024

# పుష్ప-2కు అక్టోబరే డెడ్‌లైన్!




చిత్రీకరణతో పాటు కొనసాగుతున్న పోస్ట్ ప్రొడక్షన్ పనులు 'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారు హీరో అల్లు అర్జున్. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా సినీ ప్రేమికుల మెప్పు పొందిన సంగతి తెలిసిందే. తాజాగా అల్లు అర్జున్-సుకుమార్ కలయికలో ఈ చిత్రానికి సీక్వెల్‌గా పుష్ప-2 ది రూల్ వస్తోంది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేయాడానికి ప్లాన్ చేశారు. అయితే చిత్రీకరణతో పాటు నిర్మాణానంతర పనులు బ్యాలెన్స్ ఉండటంతో మేకర్స్ డిసెంబరు 6కు వాయిదా వేశారు. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన రెండు పాటలు, టీజర్‌కు వచ్చిన అనూహ్య స్పందన చిత్రంపై మరింత అంచనాలు పెంచేశాయి. అయితే డిసెంబరు 6న విడుదల లక్ష్యంగా ఈ చిత్రం షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సీలో జరుగుతోంది. చిత్రంలోని ముఖ్యతారలంతా పాల్గొంటున్న కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇవి ఈ చిత్రంలో మేజర్ హైలైట్‌గా ఉంటాయని యూనిట్ సభ్యులు అంటున్నారు. కాగా, ఈ చిత్రం షూటింగ్‌ను వచ్చే నెల 15లోగా పూర్తిచేయాలని దర్శక, నిర్మాతలు లక్ష్యంగా పెట్టుకున్నారు. దాదాపుగా అక్టోబర్ 15 నాటికి చిత్రీకరణ పూర్తవుతుందనే విశ్వాసంతో ఉన్నారు. ఇక అక్టోబరు మూడో వారం నుంచి ప్రమోషన్స్‌ను ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. మైత్రీ మూవీ మేకర్స్ అండ్ సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# అదృష్టం కలిసిరాని అందాల ముద్దుగుమ్మ..

తొలి చిత్రంతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. అలాగే ఫస్ట్ మూవీతోనే తెలుగు ఇండస్ట్రీలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. టాలీవుడ్ లో చేసింది రెండు చిత్రాలు మాత్రమే అయినా అడియన్స్ హృదయాలను గెలుచుకుంది. దక్షిణాదిలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. తనే రితికా సింగ్. తొలి చిత్రంతోనే నటిగా మంచి మార్కులు కొట్టేసింది. అలాగే ఫస్ట్ మూవీతోనే తెలుగు ఇండస్ట్రీలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. టాలీవుడ్ లో చేసింది రెండు చిత్రాలు మాత్రమే అయినా అడియన్స్ హృదయాలను గెలుచుకుంది. దక్షిణాదిలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. తనే రితికా సింగ్. 1994లో ముంబైలో జన్మించిన హీరోయిన్ రితికా సింగ్. కేవలం కథానాయిక మాత్రమే కాదు.. మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారిణి. 2009లో భారతదేశం తరపున ఆసియన్ ఇండోర్ గేమ్స్, సూపర్ ఫైట్ లీగ్ పోటీల్లో పాల్గొంది. ఆ తర్వాత నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 2012లో ఇరుదుచుట్రు అనే తో సినీ ప్రపంచంలోకి తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత విక్టరీ వెంకటేశ్ సరనస గురు తో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ తో రితికా తన అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత రాఘవా లారెన్స్ నటించిన శివలింగ లో నటించింది. అయితే నటనపరంగా మంచి మార్కులు కొట్టేసిన రితికా.. ఆ తర్వాత సరైన హిట్ అందుకోలేదు. ఈ బ్యూటీకి తెలుగులో అంతగా అవకాశాలు రాలేదు. ఇన్ కార్, పిచ్చకారెన్ 2, వనంగ ముడి, కొలై, కింగ్ ఆఫ్ కొత అనే లతో అలరించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్న రితికా.. ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది.














Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written